క్లుప్తంగా

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శేఖర్ నాయక్



మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా గుగులోత్ శేఖర్‌ను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించినట్లు రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ సోమవారం తెలిపాడు.

డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్వతి



మరిపెడ రూరల్: బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండలంలోని వెంకట్‌నాయక్ తండా జీపీకి చెందిన గుగులోతు పార్వతిరమేష్‌నాయక్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించినట్లు బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు తెలిపారు.

తైక్వాండో వెస్ట్, సౌత్‌జోన్ మేనేజర్‌గా రమేష్



మహబూబాబాద్ అర్బన్: మానుకోట నలంద విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న కల్లెపల్లి రమేష్ కాకతీయ యూనివర్సిటీ వెస్ట్, సౌత్ జోన్ తైక్వాండో పోటీల్లో మేనేజర్‌గా అవకాశం దక్కిందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ తెలిపాడు. తైక్వాండో పోటీల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కాకతీయ యూనివర్సిటీ నుంచి ఎంపికకావడం హర్షణీయమన్నారు. 2023–24 సంవత్సరానికి తైక్వాండో టోర్నమెంట్ రాజస్థాన్‌లో జరగనున్న నవంబర్‌లో మేనేజర్‌గా పాల్గొంటారన్నారు.

నియంతపాలనకు చరమగీతం పాడాలి

కేసముద్రం: సీఎం కేసీఆర్ నియంతపాలనకు ప్రజలు చరమగీతం పాడాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు సాయిచరణ్, లక్ష్మీనర్సయ్య, లింగస్వామి, శరత్, రవి, సుధాకర్ పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

మహబూబాబాద్: పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ సెంటర్‌లో, పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం చైర్మన్ పరిశీలించారు.

విద్యార్థులకు అల్పాహారం



సాక్షి ఎఫెక్ట్..

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి జెడ్పీహెచ్ఎస్, హరిశ్చంద్రుతండా పీఎస్‌లో సోమవారం అల్పాహార కార్యక్రమం ప్రారంభమైంది. 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన 'విద్యార్థులందరికీ అల్పాహారం అందేనా' కథనంపై స్పందించిన విద్యాశాఖ అధికారులు సోమవారం రెండు పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం ప్రారంభించారు. మండల నోడల్ అధికారి ఆంగోత్ లక్ష్మా ఆధ్వర్యంలో రెండు పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు.

సన్మానం



గార్ల: గార్ల మండలం ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న డాక్టర్ అవినాష్‌కు సోమవారం గార్లలో వైద్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీహరి, డాక్టర్లు షాజియా, రవూఫ్, రవి, హెచ్‌ఎస్‌లు ఇస్మాయిల్, రాధాకృష్ణ, బుజ్జమ్మ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భూపాల్‌నాయక్‌కు టికెట్ ఇవ్వాలని నిరసన

దంతాలపల్లి: కాంగ్రెస్ నుంచి డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భూపాల్ నాయక్‌కు టికెట్ ఇవ్వాలని మండల కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ రాష్ట్ర ఆదివాసీ వైస్ చైర్మన్ గాంధీనాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. వెన్నపూజ పరుశురాజ్ మహేష్, రాజు, రామదాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



నెల్లికుదురు: మాట్లాడుతున్న మురళీ నాయక్



తొర్రూరు: ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి యశస్విని, ఝాన్సీరెడ్డి

నెల్లికుదురు: గ్రూపులు లేవు.. అంతా ఒక్కటే అని, అందరం కలసి మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ నాయకులు, కార్యకర్తలను కోరారు. సోమవారం మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి ఇంటి వద్ద బలరాంనాయక్ వర్గానికి చెందిన నాయకులను జిల్లా అధ్యక్షుడు భరత్ చెందర్‌రెడ్డితో కలసి ఒకే వేదికపై మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, డాక్టర్ ఉమ మురళీనాయక్, నాయకులు వెంకటేశ్వర్లు, బైరు అశోక్ గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీకాంత్ రెడ్డిని కలిసిన మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ పార్టీ టికెట్ వచ్చిన సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిని సోమవారం ఆయన స్వగ్రామం రెడ్యాలలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నర్సింగ శ్రీనివాస్, కుడుముల సురేందర్, సామ రాజవర్ధన్, మధు, నరేష్, శ్రీకాంత్, చందు, పాషా, శ్రీకాంత్, రాంకుమార్, భూక్య ఉమా, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉదయ్ చందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

గంగారం: గ్రామస్థాయిలో అభివృద్ధి సాధించాలంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదల్లో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్లీ తెలంగాణలో అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వమేనని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క)అన్నారు. మండలంలోని మడగూడెం, పుట్టలభూపతి గ్రామాలకు చెందిన 350 కుటుంబాలు న్యూడెమోక్రసీ, బీఆర్‌ఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. ఓట్ల కోసం అధికార పార్టీ నాయకులు ప్రజల్లో తిరుగుతున్నారని, వారిని నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడ వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీలు సువర్ణపాక సరోజన జగ్గారావు, విజయ రూప్‌సింగ్, జెడ్పీటీసీలు ఈసం రమ సురేష్, పుష్పలత, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిళి పాల్గొన్నారు.

మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

తొర్రూరు: పాలనలో మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి పార్టీ టికెట్ పొంది తొలిసారి తొర్రూరుకు రాగా సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. గడిచిన 15 ఏళ్లలో పాలకుర్తికి మంత్రి దయాకర్‌రావు చేసింది శూన్యమని, నియోజకవర్గంలో విద్యా, వైద్య వసతులు కరవయ్యాయని తెలిపారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే కాంగ్రెస్, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి మంత్రి ఇబ్బంది పెడుతున్నాడని, కేసులకు భయపడబోమని, వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. పదవి లేకున్నా ప్రజా సేవ చేసామని, యశస్వినిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పలువురి రాజీనామా



రాజీనామా ప్రకటిస్తున్న నాయకులు

మహబూబాబాద్: ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వ్యవహార శైలి నచ్చకనే మున్సిపాలిటీ పరిధికి చెందిన పలువురు ప్రజాప్రతినిదులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ హరిసింగ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామంలో బీఆర్‌ఎస్ చెందిన ప్రముఖ నాయకులు సోమవారం సమావేశమయ్యారు. గ్రామానికి చెందిన వార్డుకౌన్సిలర్ హరిసింగ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డితోపాటు మాజీ ఎంపీపీ బానోత్ భద్రు, మాజీ సర్పంచ్ భగ్గు నాయక్‌తోపాటు కుమారస్వామి, దేవేందర్, శ్రీనివాస్, దిల్‌సింగ్, కిషన్, దయాకర్, చందులాల్, సుమన్, వెంకటేష్, వీరన్న బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

పానుగంటి వీరస్వామిగౌడ్ రాజీనామా



వీరస్వామి

గూడూరు: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, జాగృతి అధ్యక్షుడు పానుగంటి వీరస్వామి బీఆర్‌ఎస్ పార్టీకి, జాగృతి పదవీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపాడు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మొదటి నుంచి పార్టీలో పనిచేసిన కొందరిని అవమానిస్తూ, పక్కన పెట్టే కార్యక్రమంలో పడ్డారని, దీంతో ఆయన మాటతీరు నచ్చక రాజీనామా చేస్తున్నట్లు తెలిపాడు.

రెడ్యాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మూలమర్రితండాలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు శారద

మరిపెడ రూరల్: డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరిపెడ జెడ్పీటీసీ తేజావత్ శారద అన్నారు. మండలంలోని మూలమర్రితండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికీ సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ నాయక్, రఘు, పాల్గొన్నారు. మండలంలోని తండధర్మారంలో రెడ్యానాయక్ గెలుపు కోసం మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు ప్రచారం నిర్వహించారు. నాయకులు రాంబాబు, వెంకన్న, సర్పంచ్ గుగులోతు లక్ష్మిలక్‌పతి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్ గెలవాలని పూజలు

మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి శివారు కొండపై గల అభయాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక సర్పంచ్ నాతి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ మరోసారి గెలుపును కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బీకు, నాయకులు రాంకిషన్, ఎల్లయ్య, వెంకన్న,రంగయ్య, తిరుమలేష్, భద్రు, వినోద్ పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

నెహ్రూసెంటర్: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో స్పష్టతనివ్వాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో 'అసెంబ్లీ ఎన్నికలు– కార్మికుల మేనిఫెస్టో'పై కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి హెచ్.లింగన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ కూడా లేని జిల్లా మహబూబాబాద్ ఒక్కటేనన్నారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ కార్మిక మేనిఫెస్టోను రూపొందించి ఎమ్మెల్యే అభ్యర్థులకు అందజేస్తామన్నారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు రాజు, నాగన్న, శ్రీను, దుర్గారావు, శ్రావణ్ పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

బాబాయి ఇంటి వద్ద ఆచూకీ లభ్యం

ఊపిరి పీల్చుకున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం విద్యార్థిని సోమవారం ఉదయం అదృశ్యమైంది. వివరాలకు వెళ్తే.. జిల్లా చైల్డ్‌లైన్ అధికారులు జూన్ నెలలో కస్తూర్బా విద్యాలయం ఆరో తరగతిలో విద్యార్థిని జోడీ సునీతను చేర్పించారు. విద్యార్థినికి తల్లిదండ్రులు లేక పోవడంతో దసరా సెలవుల్లో చైల్డ్‌లైన్ హోమ్‌కు పంపించారు. పండుగ సెలవుల నిమిత్తం తన బాబాయి పిన్ని ఇంటికి పంపించమని చైల్డ్‌లైన్ అధికారులను సునీత వేడుకోగా విద్యార్థిని ఎక్కడికి పంపించకపోవడంతో బాధతో చైల్డ్‌లైన్ హోమ్‌లో ఉండిపోయింది. సెలవుల అనంతరం కస్తూర్బా పాఠశాలకు వచ్చింది. సోమవారం ఉదయం సునీత పాఠశాల టీచర్లకు, ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో టీచర్లు, విద్యాశాఖ అధికారులు మానుకోట పట్టణం మొత్తం గాలించారు. విద్యార్థిని బాబాయికి ఫోన్ చేయగా తన దగ్గరికి వచ్చిందని తెలపడంతో పాఠశాల టీచర్లు, విద్యాశాఖ అధికారులు ఊపిరి పిల్చుకున్నారు.

కార్మికులకు అండగా ఐఎఫ్‌టీయూ



ఐఎఫ్‌టీయూలో చేరిన హమాలీ కార్మికులు

నెహ్రూసెంటర్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ వారికి తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ) అండగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగన్న అన్నారు. రైస్‌మిల్ హమాలీ కార్మికులు 25మంది పలు కార్మిక సంఘాల నుంచి ఐఎఫ్‌టీయూలో సోమవారం చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అసంఘటిత కార్మిక రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికుడికి రూ. 6వేల పింఛన్ ఇవ్వాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ మేస్త్రీ రాజ్‌కుమార్, ఎండి.జబ్బార్, జయశంకర్, సంజీవరావు, నాగరాజు, గోపి శ్రీనివాస్, రామకృష్ణ, గణపతి, వినోద్, అశోక్, రాంబాబు, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు పొదుపును అలవర్చుకోవాలి

కొత్తగూడ: చిన్నతనం నుంచే పొదుపును అలవర్చుకోవాలని దొరవారివేంపల్లి ప్రధానోపాధ్యాయుడు సువర్ణపాక కృష్ణ సూచించారు. ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పొదుపు చేసుకున్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

కిడ్డి బ్యాంక్స్ అందజేత

కేసముద్రం: ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని నర్సింహులగూడెం జీపీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిడ్డి బ్యాంక్స్‌ను పాఠశాల హెచ్ఎం కొడిపాక రమేష్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పెరుమాండ్ల ప్రభాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మాయమాటలు నమ్మొద్దు



పెద్దవంగర: ప్రచారం చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి



డోర్నకల్: ప్రచారం చేస్తున్న భూక్య సంగీత

పెద్దవంగర: బీఆర్‌ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి ఓటేసి మోసపోవద్దని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగులను మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, నాయకులు శ్రీమాన్, వడ్డెకొత్తపల్లి ఎంపీటీసీ ఝాన్సీ, బొమ్మకల్లు బోయిన సుధాకర్, తలారి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి సంగీత ప్రచారం

డోర్నకల్: డోర్నకల్ అసెంబ్లీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్యా సంగీత సోమవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వేంటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం మొదలు పెట్టారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్, మండల అధ్యక్షుడు బాసాని నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు దేవా, నాయకులు సునీల్ పాట్ని, రెహమాన్, అప్పారావు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న వరిపంట పరిశీలన



పంటను పరిశీలిస్తున్న నాయకులు

గార్ల: మండలంలోని బంగారయ్యకుంటలో నీళ్లు లేక కుంట కింద సాగుచేసిన వరిపంట ఎండిపోతుందని, పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి పాక వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గార్ల మండలం బంగారయ్యకుంట కింద ఎండిపోతున్న వరిపంటను రైతులతో కలిసి ఆయన సందర్శించారు. అదే విధంగా కుంటల్లో నీళ్లు అడుగంటి పోవడంతో సమీప వ్యవసాయ బావుల్లో సైతం నీళ్లు తగ్గాయని, దీంతో బావుల కింద సాగుచేసిన మిర్చి, పత్తిచేలు సైతం ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సత్యం, వీరన్న, బిక్షం పాల్గొన్నారు.

నివాళి

దంతాలపల్లి: మండలం రామవరం గ్రామంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మార్త శంకరయ్య (84) సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సారంగపాణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు పాల్గొన్నారు.

రథయాత్రను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణే అంతిమ లక్ష్యంగా మందకృష్ణ మాదిగ చేపట్టిన రథయాత్రను విజయవంతం చేయాలని ఎంఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి.రజియా, జిల్లా నాయకులు కందిపాటి బిక్షపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని హన్మంతరావు నగర్, గుమ్మునూర్‌లో యాత్ర కరపత్రాలను పంపిణీ చేస్తూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 4వ తేదీన మంద కృష్ణమాదిగ రథయాత్ర మహబూబాబాద్‌కు చేరుకుంటుందన్నారు. నవంబర్ 18న హైదరాబాద్‌లో జరగనున్న విశ్వరూప మహాసభకు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వాలకు మాదిగల సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో రమేష్, సమ్మయ్య, శ్రీధర్, శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

పరీక్షను సమర్థవంతగా నిర్వహించాలి



శిక్షణ ఇస్తున్న రాందాస్

నెల్లికుదురు: నవంబర్ 3న నిర్వహించే నేషనల్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను సమర్థవంతగా నిర్వహించాలని మండల నోడల్ ఆఫీసర్ ఏ.రాందాస్ అన్నారు. పరీక్ష నిర్వహించే ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌కు సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పరీక్షలకు మండలంలోని 26 పాఠశాలలు ఎంపిక అయినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్లుగా వ్యవహరించే వారికి పరీక్ష విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, సర్వే రిసోర్స్ పర్సన్ లింగమూర్తి, సుధాకర్ పాల్గొన్నారు.

ఎరువుల షాపు తనిఖీ



దంతాలపల్లి: మండల కేంద్రంలో వివిధ ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపు యజమానులతో మాట్లాడుతూ.. యాసంగి సీజన్‌లో ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. షాపులలో రికార్డులను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నర్సంపేట రూరల్ : రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసినవారమవుతామని నర్సంపేట ఏసీపీ తిరుమల్ అన్నారు. పట్టణంలోని వాసవి కల్యాణ మండపం ఆవరణలో పోలీస్ అమరవీరుల వారోత్సవానుల పురస్కరించుకొని డివిజన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈశిబిరానికి 250 మంది హాజరై రక్తదానం చేశారు. అనంతరం వారికి సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపాల్, సీఐలు రవికుమార్, కిషన్, హతిరాం, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి



కారు తనిఖీ చేస్తున్న అధికారి

గూడూరు: ప్రతీ ఒక్కరు ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలని ఫ్లయింగ్ స్కాడ్ అధికారి ఏఓ మురళీ అన్నారు. మండల కేంద్రంలోని కేసముద్రం, నెక్కొండ ప్రధాన రహదారి పాకాలవాగు ఒడ్డున సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర, కార్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



పెద్దవంగర: మంత్రి దయన్న పెద్దవంగర మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపాడని తిరిగి మళ్లీ ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి గోపాల్ రావు తెలిపారు. సోమవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి దయాకర్‌రావును గెలిపించాలని పేర్కొంటూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య శర్మ, సోమేశ్వర్‌రావు, సోమనర్సింహరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమలాకర్, యాదగిరి రావు, సోమారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

నూతన టెక్నాలజీ నేర్చుకోవాలి

నర్సంపేట రూరల్ : ప్లేస్‌మెంట్ కోసం విద్యార్థులు నూతన టెక్నాలజీ నేర్చుకోవాలని బిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎడూనెట్ వారిచే నెక్ట్స్ జనరేషన్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్‌పై 140 గంటల శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిహరన్, అకాడమిక్ డీన్ వి.నారాయణ, ఏఓ సురేష్, టీఅండ్‌పీ హెడ్ విక్రమ్ రెడ్డి, విభాగాధిపతులు కృష్ణ, శ్రీధర్ పాల్గొన్నారు.